# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం..!

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :204 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 22-12-2024 పేజీలు :4 వెల : 2రూ


# ఇక పై నో బెనిఫిట్ షోస్.



నమస్తే హైదరాబాద్ : పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా డిసెంబర్ 4న సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో చనిపోయిన రేవతి ఘటన పై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా స్పందించారు. ఘటనపై ముఖ్యమంత్రిని వివరణ కోరగా అసలు సంధ్య థియేటర్ ఘటనలో ఏం జరిగిందో పూసకొచ్చినట్టుగా వివరించారు. దాంతో పాటుగానే సినిమా ఇండస్ట్రీ పెద్దలపై కూడా సీఎం కామెంట్ చేశాడు. సినిమా రంగ అభివృద్ధికి ప్రోత్సాహం చేస్తాం అంటూనే ..ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎట్టి పరిస్థితుల్లో సీఎం కుర్చీలో కూర్చున్నంతవరకు ఒప్పుకునేది లేదంటూ సినిమా ఇండస్ట్రీకి వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్. ఆ వెంటనే సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో టికెట్ల రేట్ల పెంపులను బెనిఫిట్ షో లను బ్యాన్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ప్రభుత్వ ఈ నిర్ణయం పై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ మద్దతు తెలపడం విశేషం.సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు%్ఞ%అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్ కు వెళ్లారు%్ఞ%అతను కేవలం థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు%్ఞ%కానీ థియేటర్ కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు.. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు.. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది.. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా.. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు.

# ప్రాణాలు పోతుంటే చూస్తూ ఊరుకోం



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. " థియేటర్‌కు రావొద్దని పోలీసులు ముందే చెప్పారు. అయినా సినిమా యూనిట్ వినిపించుకోలేదు అని అన్నారు. అలాగే పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా థియేటర్‌కు వచ్చారు. హీరో రోడ్ షో కారణంగా జనం భారీగా వచ్చారు. హీరోని చూసేందుకు వేల సంఖ్యలో అభిమానులు వచ్చారు. దాంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో మహిళ మృతి చెందింది. ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. తొక్కిసలాట తర్వాత హీరోను అక్కడి నుంచి పోలీసులు పంపించారు. తిరిగి వెళ్లే సమయంలో కూడా రోడ్‌షో చేశారు అని రేవంత్ రెడ్డి అన్నారు.తొక్కిసలాట ఘటనలో పలువురిని అరెస్ట్ చేశాం. ఏ11గా ఉన్న హీరోను కూడా అరెస్ట్ చేశాం. అరెస్ట్ సమయంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలన్నది మా విధానం. టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. ప్రాణాలు పోతుంటే చూస్తూ ఊరుకోం అని రేవంత్ రెడ్డి అన్నారు.అదేవిధంగా బాలుడిని పరామర్శించేందుకు ఎవరూ వెళ్లలేదు. హీరో అరెస్ట్ అయితే ఇండస్ట్రీ తరలివెళ్లింది. అరెస్ట్‌పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేశాయి అని రేవంత్ రెడ్డి సభలో మాట్లాడారు. కాగా పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భగా సంధ్యథియేటర్ లో ప్రీమియర్ షోలు వేశారు. కాగాప్రీమియర్స్ సమయంలో హీరో అల్లు అర్జున్ అక్కడికి వచ్చారు. అల్లు అర్జున్ ను చూసేందుకు పెద్దెత్తున అభిమానులు అక్కడికి చేరుకున్నారు. దాంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కొడుకు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆ బాలుడుకి హాస్పటల్ లో చికిత్స జరుగుతుంది.

# ఆ చిన్నారి కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు అందించిన మంత్రి..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందించారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా తన కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేస్తానని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆస్పత్రికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును శ్రీతేజ్ తండ్రికి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. "ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. అవేమైన దేశభక్తి, తెలంగాణ చరిత్రకి సంబంధించిన సినిమాలా?. మేసేజ్ ఓరియెంటెడ్ సినిమాల విషయం వేరు. పుష్ప-2 నేనూ చూశా. ఇకపై చారిత్రక, తెలంగాణ సినిమాలు తప్ప తెలుగు సినిమాలు చూడను. మూడు గంటల సినిమా సమయంలో చాల పనులు చేసుకోవచ్చు. మేము కూడా క్షమాపణ చెప్తున్నాం. సినిమాలతో యువత చెడిపోతోంది. సినిమా హీరోలు నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. పోలీసులు పర్మిషన్లు ఇవ్వకపోతే సినిమా వాళ్లు బయటకి వెళ్లొద్దు. షోలు చేయడానికి బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగొద్దు. ఇంకోసారి ఇలాంటి చర్యలు రిపీట్ కావొద్దు. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం. అందరూ హీరోలు, ప్రొడ్యూసర్స్ సహకరించాలని" చెప్పారు.

# భరించలేకపోతున్నా



నమస్తే హైదరాబాద్: రేవతి మృతి ఘటన నేపథ్యంలో చెలరేగిన వివాదంపై హీరో అల్లు అర్జున్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. శనివారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్.. తన వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరడాన్ని భరించలేకపోతున్నట్లు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ అభిమానులను పరామర్శించేందుకు ఎంతో దూరం వెళ్లానని.. అలాంటిది తన అభిమానులు గాయపడితే తాను ఎంత బాధపడతా? అని అన్నారు. తొక్కిసలాట ఘటన మరుసటి రోజు వరకు తనకు తెలీదన్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రికి వెళ్లాలనుకున్నానని చెప్పారు. కానీ, అక్కడికి రావొద్దని పోలీసులు సూచించారని అల్లు అర్జున్ చెప్పారు. శ్రీతేజ్ ఆస్పత్రిలో ఉన్నాడని తెలిసి తన మనుషులను అక్కడికి పంపించానన్నారు. ఈ బాధలో తాను సక్సెస్ మీట్‌ను కూడా రద్దు చేసుకున్నామని అల్లు అర్జున్ చెప్పారు. సీఎం వ్యాఖ్యలు బాధించాయన్నారు.

# అల్లు అర్జున్‌పై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన కామెంట్స్..





నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, డిసెంబర్ 21: పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కీసలాట ఘటనపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా అల్లు అర్జున్ వ్యవహార శైలిని ప్రస్తావించారు. పుష్ప-2 మూవీ విడుదల సందర్భంగా జరిగిన తొక్కీసలాటలో ఓ మహిళ మృతి చెందినా హీరో సినిమాను చూసి వెళ్లారని విమర్శించారు. దుర్ఘటనపై బాధ్యత లేకుండా సినిమా చూసి వెళ్లేటప్పుడు అభిమానులకు చెయ్యి ఊపుతూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కామెంట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. సంధ్య థియేటర్ ఘటన విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఆ ఘటనను తప్పు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ నటుడిని అరెస్ట్ చేస్తే చాలా రాద్ధాంతం చేశారని.. అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏంటని సీఎం ప్రశ్నించారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందన్నారు. డిసెంబర్ 2వ తేదీన పోలీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం బందోబస్తు కావాలంటూ దరఖాస్తు చేసిందని సీఎం వివరించారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.

# అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన కీలక బిల్లులివే..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, డిసెంబర్ 21: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది‌ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ప్రొఫెసర్ పి.చిరంజీవి పాల్గొని భారతరత్న సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం జీవితం, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు, వారికి గణితం పట్ల ఆసక్తిని కలిగించడానికి ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు.ఆయన జీవించింది కేవలం 32 సంవత్సరాలు మాత్రమే. ఆయన గణితశాస్త్రంలో సాధించిన ప్రగతిని గుర్తించి ఆయన



గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేయడంతోపాటు ఆయన జన్మదినమైన డిసెంబరు 22ను జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా 2012 నుండి ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అధ్యాపకులు నరోత్తమ రెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు (ఫార్మర్ డిప్యూటీ రిజిస్ట్రార్, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ) పాల్గొన్నారు.

# ఘట్కేసర్ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మేడబోయిన సంజీవ



ఘట్కేసర్ డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్ బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మేడబోయిన సంజీవను ఎన్నిక చేసినట్టుగా ధ్రువీకరణ పత్రాన్ని ఆర్ కృష్ణయ్య చేతుల మీదగా తీసుకోవడం జరిగింది. సంజీవ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఘట్కేసర్ మండల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, నాకు సహకరించిన నా సహచరులకు, బీసీ బంధువులకు ధన్యవాదాలు. ఘట్కేసర్ బిసి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని, నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ అధ్యక్షుడు బాలరాజు యాదవ్, లంబ సత్యనారాయణ, శివ యాదవ్, మధు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుక్కట్ పల్లి డిసెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్ )సంక్షేమ సారధి, పేదల పెన్నిధి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జ న్మదిన వేడుకలను శనివారం కూకట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీలో శుక్రవారం రాత్రి గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జలగం రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పెసర్లంక రమణల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు వైయస్సార్సీపి అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గుంటూరు జిల్లా ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, రైతులకు అండగా నిలిచి రైతు భరోసాని అందించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలో రూపురేఖలు మార్చి విద్యార్థులకు అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఇక్కడి ప్రాంత ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ఎంతో కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ కొండాపూర్ లోని 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు







నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని ఆక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏకంగా సీజ్ మంత్రం పాటిస్తున్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ లో పోలీసు బందోబస్తు నడుమ ఏకంగా 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే గత శనివారం 6 భవనాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా గుర్తించి సమస్యలు తలెత్తకుండా నోటీసులు జారీ చేసి సీజ్ చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు ఉన్నంత వరకు నిర్మాణాలు చేయాలని, అదనపు అంతస్తులు చేపట్టిన ఇదే తంతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్, చైన్ మెన్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు.....

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్టమస్ వేడుకలలో చందానగర్ డివిజన్ పరిధిలోని పాస్టర్లు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి క్రిస్మస్ వేడుకలను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.అనంతరం కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పాస్టర్ల అందరి మధ్యలో కేక్ కట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని చైర్మన్ గాంధీ తెలిపారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ ఆశీర్వాదం ప్రతి



ఒక్కరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి మరియు పాస్టర్లు ఆంటోనీ , ఏలీయా, డేనియల్, కరుణాకర్, మోసెస్, సునీల్, నటానిల్ క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను కల్పించిన అసలైన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 21:భారతదేశానికి గొప్ప మహోన్నతమైన పేరు తెచ్చి, సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక, రంగాలలో

జాతి నిర్మాణం కోసం పాటుపడి, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, తద్వారా మిమ్ములను చట్టసభల్లో కి పంపించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం భారతజాతి మొత్తాన్ని అవమానించడమే అని ఆరోపించాడు. భారతదేశంలో ఉన్న భిన్న భాషలు, మతాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులు అన్నీ మనుగడ సాగించాలంటే స్వేచ్ఛాయుత పరిస్థితిలో ప్రజాస్వామ్యం ఉండాలని స్వతంత్ర భారతావనికి గొప్ప రాజ్యాంగాన్ని ఏర్పరిచి, లౌకిక ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.భారతదేశంలో అనేక హక్కులు కల్పించినప్పటికీ వివక్ష కు లోనయ్యే పీడితులు, పేదలు, బడుగు బలహీన వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పదేపదే స్మరించడం వారికి అతనే దైవం, అతనే దేవుడుగానె భావించే వర్గాలని అని గుర్తు చేస్తూ చనిపోయిన తర్వాత మిమ్మల్ని స్వర్గానికి తీసుకు వెళ్లటం మీ దేవుళ్ళకు ఫ్యాషన్ అయితే...మేము బ్రతికుండగానే మాకు సకల సౌకర్యాలు కల్పించిన మా దేవుడు అయినా అంబేద్కర్ అంటే ఫ్యాషన్. అందుకే మాకు అంబేద్కర్ అంటే ప్రాణం ఆయనంటే మాకు ఫ్యాషన్ ఆయనే మా దేవుడు అని స్పష్టం చేస్తూ..ఈ సందర్భంగా అమిత్ షా భారతజాతి మొత్తానికి బే షరత్ గా గా క్షమాపణ చెప్పాలని, ఆయనను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర దేవాలయం లో అయ్యప్ప మాలధారుల పూజలు



కాజీపేట డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్ కాజీపేట మండలం మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర ఆలయంలో శనివారం అయ్యప్ప మాలధారులు ఇరుముడి ధరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శబరిమళ యాత్రకు తరలివెళ్లారు. మండల దీక్షలు చేసి శబరిమళ అయ్యప్ప క్షేత్రానికి వెళ్లిన స్వాములు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఇరుముడితో వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుని శబరిమళ యాత్రను విజయవంతంగా ముగించుకుని వస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో గురుస్వా మి శ్రీను, దండిగం సతీష్ కుమార్, వరుస యాకయ్య, శివశంకర్ పల్లపు నర్సింగ్, వల్ల కుమారస్వామి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అఖిటి బల్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ లో పాల్గొన్న కొండల్ రెడ్డి



పోచారం డిసెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధి చౌదరిగూడలో స్వర్గీయ అకిటి శ్రీరామ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో పోచారం మాజి ఉప సర్పంచ్ అఖిటి బల్ రెడ్డి గారు నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ, పూజ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

150 మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులు మున్సిపల్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అఖిటి శైలజ, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, గొంగాళ్ళ మహేష్, మెట్టు బల్ రెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, సుర్వీ సుదలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




### హాజరైన కార్పోరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ ఆహారోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది,విద్యార్థులు తయారుచేసిన వివిధ రకములైన పౌష్టిక ఆహార పదార్థాములను ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిధిగా స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ను ఆశీర్వధించి, ప్రోత్సహించారు, ఈ కార్యక్రమం లో కాలనీల అధ్యక్షులు రవీందర్ రెడ్డి , రవీందర్ చారి , శివ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ,ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు...

## కేంద్ర మంత్రి అమిత్ షా ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి . పసునూరి మనోహర్



కాజిపేట్ డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్ కేంద్ర హెూం మంత్రి అమిత్షా నిండు పార్లమెంట్ లోఅంబేద్కర్ అవమానించినందుకు అమిత్షా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పసునూరి మనోహర్ జాతీయ కార్యదర్శి.. లింగాల ఇమ్మానియేల్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేసినారు ..

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని అమలు చేసే పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించిన మహానుభావుడిని నిండు పార్లమెంటులో అవమానించడం అమిత్ షాకు తగదు..

అంబేద్కర్ పెట్టిన బిక్ష వల్లనే ఎంపీగా గెలిచి గత పది సంవత్సరాలుగా మంత్రి పదవి హెూదాలో ఉంటున్నాడు.. రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి కాదు అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే ఎన్నికలలో గెలిచి మంత్రి పదవిని అనుభవిస్తున్నాడు..

అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్ళుటలో కేంద్ర ప్రభుత్వము విఫలమైనది..

కేంద్ర ప్రభుత్వము మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుట కొరకే అంబేద్కర్ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కాలరాయాలను ప్రయత్నిస్తున్నది .

వెంటనే అమిత్ షా నీ రాష్ట్రపతి మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ ఈ సందర్భంగా రాష్ట్రపతి కి విజ్ఞప్తి చేస్తున్నాము ..

అమిత్ షా వెంటనే దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి. లేనియెడల అమిత్ షా గారి దిష్టిబొమ్మలు రాష్ట్ర వ్యాప్తంగా దగ్ధం చేస్తామని హెచ్చరిస్తున్నాము..

ఈ కార్యక్రమంలో బిసి ఎస్సి అగ్రవర్ణ పేదలు పాల్గొని అంబేద్కర్ నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఎవరు అవమానపరిచిన ఊరుకునేది లేదని ప్రతిజ్ఞ చేసినారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాజారపు యాదగిరి మల్లేష్ మాధవరెడ్డి ధనరాజ్.. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు బొడ్డు దేవయ్య బట్టు సమోధర్ కోంద్ర తిరుపతి రామగిరి శ్రీనివాస్ బొబ్బిలి రవి జవాజి నరేందర్ సామేలు మోహన్ రావు పి మల్లయ్య పొలిమేర గోపి నాగరాజు తదితరులు హాజరై దేశ ప్రజలకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసినారు

## డిసెంబర్ 22న కాకతీయ కధన బేరి

### సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్







కాజీపేట డిసెంబర్ 21 నమస్తే హైదరాబాద్ 22వ తారీకు ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఇస్లామీయ కాలేజీ గ్రౌండ్ లో ఉద్యోగ ఉపాధ్యాయులతో కలసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నూతనంగా తీసుకొస్తున్న మరొక యుపిఎస్ విధానాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులు కదలి రావలసిందిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్ , కోశాధికారి నరేష్ గౌడ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న ఈ సభకు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1,2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని జీవన్ కుమార్ తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి రవీందర్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు అప్జల్, కొండా శ్రీనివాస్, రాజేందర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతలకు అండగాఎమ్మెల్యే మందుల సామేల్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 21: రైతులకు అన్ని రకాలుగా మన ఎమ్మెల్యే మందుల సామెల్ అండగా ఉంటున్నారని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ సాయం చెరువు కింద సుమారు 60 నుండి 70 ఎకరాలు సాగు ఉండగా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రైతన్నల కష్టాలు చూసి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూఖ్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మండల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి స్వతాగ రైతు అయిన ఎమ్మెల్యే రూ.2.50 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్ ను ఈ మేరకు శనివారం పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటుచేసిన సందర్భంగా దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ... పేద,బీద, సన్న చిన్న కారు రైతుల ప్రయోజనాల



దృష్ట్యా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కు తెలియపరచడంతో తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన విద్యుత్, ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు సేవలు అందించాలని తెలిపారు.

## భాష్యం విద్యాసంస్థల 14వ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మేయర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):పిర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని భాష్యం విద్యా సంస్థల 14వ వార్షికోత్సవ వేడుకలలో మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం పట్టుదల క్రమశిక్షణతో చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని చదివితే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యం గల విద్యను అభ్యసించి తమకుతాము భవిష్యత్ కార్యచరణను రూపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు, పురస్కార ప్రదానోత్సవం మరియు విద్యార్థుల ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. మేయర్ అమర్ సింగ్ విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, భాష్యం విద్యా సంస్థల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, డా.శ్రీజ రెడ్డి, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చింత శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చింత శ్రీకాంత్ ఇటీవల ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు చింత శ్రీకాంత్ చిత్రపటానికి నివాళులర్పించి వారి దిశ దినకర్మ కార్యక్రమానికి హాజరై 28 500 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చింత అనిల్, జోగు నవీన్,అనిల్,ప్రవీణ్,జలగం నరేష్,ఉప్పుల మల్లేష్,ఉమేష్,ఇటుకల సతీష్,చింత మహేష్,ప్రశాంత్, ఉప్పుల సామ్రాట్,చింత ప్రశాంత్,జోగు నరేష్, ఉప్పుల మధు,జోగు సూర్య ప్రకాష్,చింత శివ, ప్రదీప్,గణేష్,జోగు ప్రవీణ్, ఉప్పుల మహేష్, సిద్ధు,జోగు విజయకాంత్, చిటూరి రాజుకుమార్,చింత సాగర్,కందుకూరి సాయికుమార్,చింత పవన్,బాకి ముకేష్,చింత సాయి,జోగు అజయ్,చింత రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీరామ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని కామారెడ్డి గూడెం గ్రామంలోని ఇటీవల మృతిచెందిన మరి పెల్లి యాకన్న మరిపెల్లి సత్తయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయి బ్రాహ్మణ సంఘం జనగాం జిల్లా అధ్యక్షుడు అరికెల శ్రీరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగాం జిల్లా వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని తెలిపారు. మృతి చెందిన కుటుంబానికి నాయి బ్రాహ్మణ సంఘం అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. జిల్లా ప్రధాన కార్యదర్శి రఘుపతి. వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపెల్లి వెంకటేష్. జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఖోఖోలో మోడల్ స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 24 క్రీడోత్సవాలల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బాలికల ఖోఖో క్రీడల్లో మండలంలోని లోతుకుంటలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రహిసున్నీసా బేగం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఐలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నమస్తే హైదరాబాద్ : చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా అన్నారు.

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ 24 జిల్లాస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి గత పాలనలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామీణ, పట్టణ ,జిల్లా , రాష్ట్రస్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనే విధంగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని క్రీడాకారులను కోరారు . గజ్వేల్ పట్టణంలోని మినీ స్టేడియంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకోవాలని మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గ కేంద్రంలో 20 ఎకరాల భూమిని క్రీడా



ప్రాంగణానికి కేటాయించడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం క్రీడా ప్రాంగణ మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించి మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండల కేంద్రంలో శివ నర సింహన్ తాంత్రి, డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, రాచర్ల రమేష్, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో పత్తిపాటి రామారావు 18 వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, సీత నరసింహులు, డాక్టర్ ఎస్ రాజు, ఎరుకల అనిల్ గౌడ్, ర్యాకల రాజు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బహ్మచారి,పుట్టఆంజనేయులు, క ట్కురి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరామేష్, కురెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడపక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి కిరణ్,కార్తిక్, భజన బృందం జగదీష్ సందీప్ సిద్ధు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన స్వర్ణగిరి ఆలయ చైర్మన్లు

### వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి మంత్రికి ఆహ్వానం పలికిన మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణ మెయిన్ రోడ్ నుండి ఆలయం వరకు రోడ్లు వేయాలని విజ్ఞప్తి



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి తిరుమల దేవస్థానం స్వర్ణ గిరి ఆలయ చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు హైదరాబాదులోని రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జనవరి 10 2025 వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంత్రిని ఆహ్వానం పలకడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి దంపతులను ఆశీర్వదించి , వైకుంఠ ఏకాదశికి రావాలని స్వామివారి శాలువాలతో సత్కరించి , ప్రసాదాన్ని అందజేసి కోరారు. అలాగే హైదరాబాద్ వరంగల్ మెయిన్ రోడ్ నుండి ఆలయానికి వచ్చే రోడ్డు ప్రమాదకరంగా ఉందని , వర్షాలు కురిసినప్పుడు రోడ్లు పూర్తిగా బురదమయం కావడంతో బైకులపై వచ్చే భక్తులు ప్రమాదవశాత్తు జారిపడి గాయాల పాలవుతున్నారని , భక్తుల సౌకర్యార్థం రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రోడ్లు వేయడానికి హామీ ఇచ్చారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..